# కర్నూలు | నంద్యాల

# వార్త

10 ఫిబ్రవరి , 2025 సోమవారం పేజీలు 4


## శ్రీగిరిలో వైభవంగా.. బంగారు రధోత్సవం





**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి09, ప్రబాతవార్త**

శ్రీశైల మహాపుణ్యక్షేత్రంలో ఆరు ద్రా నక్షత్రాన్ని పురస్కరించుకోని ఆదివారంనాడు శ్రీస్వామిఅమ్మవార్లకు బంగారు రథోత్సవం నిర్వహించబడింది. కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాబిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం బంగారు రథోత్సవం జరిపించబడింది. ఈ బంగారు రథోత్సవంలో ముందుగా అర్చకస్వాములు లోక కల్యాణాన్నికాంక్షిస్తు సంకల్పాన్ని పఠించారు. తరువాత రధారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ బంగారు రథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి నందిమండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిధ్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయ బడ్డాయి. అదే విధంగా రథోత్సవంలో నామసంకీర్తన (భజన) గిరిజన చెంచు నృత్యాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈనాటి బంగారు రథోత్సవంలో దేవస్థానం ఈఓ ఎం. శ్రీనివాసరావు, ఏసి చంద్రశేఖరరెడ్డి, ఈఈ నరసింహారెడ్డి, అర్చకస్వాములు, వేదపండింతులు, పలు విబాగాల అదికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది, శివసేవకులు పాల్గోన్నారు.

## గుంతలు పడ్డ గంజహళ్లి రహదారి..!

**గోనెగండ్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:**

గోనెగండ్ల మండల పరిధిలోని గంజహళ్లి, బైలుప్పల, బీ.అగ్రహారం వెళ్లే రహదారి గుంతలు పడి రాళ్లు తెలి ఆధ్వానంగా మారిపోయింది. దీంతో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి పూట ద్విచక్రవాహన దారులు, ఆటోలు గుంతలలో పడి గాయాలపాలైన సంఘటనలు ఉన్నాయి. ఇదే రహదారి వెంట గోనెగండ్ల నుంచి గంజహళ్లి, బైలుప్పల, అగ్రహారం, తెర్నెకల్లు గ్రామాలకు బస్సులు, ఆటోలు వెలుతుంటాయి కావున గుంతలు పడిన రోడ్డును బాగు చేయాలని ఆయా గ్రామాల వారు వాపోతున్నారు. రహదారిని బాగుచేయాలని పలు మార్లు అధికారులు, నాయకుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి ఫలితం లేకుండా పోయిందన్నారు. రహదారి మొత్తం గుంతపడి పోవడంతో ద్విచక్ర వాహనాలను, ఆటోల రాక పోకలకు ఇబ్బందిగా మారిందని దీనికి తోడు ఈ గ్రామాల విద్యార్థులు చదువుకునేందుకు గోనెగండ్లకు రావాల్సి ఉండటంతో సైకిళ్లు, ద్విచక్రవాహనలు ఆటోలలో వచ్చేందుకు ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైె సంబందిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.



## వామ్మో.. యూరియా కొరత..!

- నాటి వైసిపి ప్రభుత్వంలో కొరత లేదు..
- రూ.. 232 ఉండేది నేడు రూ..400..!?
- రిటైల్ వ్యాపారులకు అధిక ధరలతో విక్రయాలు
- ఇక్కడ బిల్లులు ఏమి ఉండవు?



**జిల్లాలో రబీ సీజన్లో యూరియా కొరత ఉండరాదని.. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ హెచ్చరికలు జారీ చేసినప్పటికీ.. జిల్లాలో త్రిమూర్తుల చేతిలో యూరియా హోల్సేల్ విక్రయాలు ఉండడంతో కృత్రిమ కొరత ఏర్పడినట్లు సమాచారం. వారు చెప్పిందే వేదం ఆడిందే ఆట పాడిందే పాటగా మారిందని రైతులు ఆరోపిస్తున్నారు. జిల్లా రబీ సీజన్ ఆరంభమై దాదాపు 20 రోజులు పైబడిన రబీ పంటకు మీరు వారాల పద్ధతిలో ఇస్తామని నీటిని చాలా పొదుపుగా వాడాలని జల వనరుల శాఖ అధికారులు ప్రకటనలు జారీ చేశారు. అలాగే ఆరుతడి పంటలు సాగు చేయాలని కలెక్టర్ కూడా కోరారు. దీంతో రైతులు వీలైనంత వరి సాగు తగ్గించి ఆరుతడి పంటలనే సాగు చేశారు. ఏ పంట సాగు చేసిన దానికి యూరియా అవసరం. యూరియా కొరత ఏర్పడడంతో రైతులు లబోదిబో అంటున్నారు.**

**నంద్యాల, పిబ్రవరి 9, ప్రభాతవార్తప్రతినిధి :**

ఈ క్రాపు నమోదు ప్రక్రియ చేయడం లో అధికారుల వైఫల్యం పూర్తిగా కనిపిస్తుంది. వైసిపి హయాంలో రబీలో గాని ఖరీఫ్ లో గాని కొరత లేకుండా ఉండేది నాడు రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ యూరియా కొరత లేదు. జిల్లాలో సర్వే చేయించి ఏ జిల్లా ఎంత అవసరమనేది తెలుసుకొని కొరత లేకుండా అందించేవారు. అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన పిదప వ్యవసాయ అధికారులు ఈక్రాప్ నమోదు విషయంలో నిర్లక్ష్యం వహించి వారికి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. యూరియా దొరికే రూ 270 యూరియాను బ్లాక్ మార్కెట్లో రూ 350 పెట్టి కొనుగోలు చేస్తున్నామని రైతులు అంటున్నారు. నంద్యాల పట్టణంలో త్రిమూర్తుల చేతిలో హోల్సేల్ వ్యాపారాలు సాగుతున్నాయని.. దీనితో వారు చెప్పింది వేదం అన్న చందంగా మారిందని రైతులు అంటున్నారు. జిల్లా 1. 49 హెక్టార్లలో రైతులు పంటలు సాగు చేశారు.. ఈ విషయాలను వ్యవసాయ అధికారులు సక్రమంగా ఈ క్రాప్ చేసి ఉంటే నేడు యూరియా కొరత ఉండేది కాదంటున్నారు. జనవరి 1 నుండి జిల్లాకు యూరియి 9వేల టన్నులు వచ్చింది. వీటిలో మార్కెఫెడ్ కు 4500 టన్నులో హోల్సెల్ వ్యాపారులకు (త్రిమూర్తులకు) ప్రభుత్వం 4500 టన్నులు కేటాయించింది. ప్రభుత్వం ఒక్కోక్క యూరియా బస్తా హోల్సెల్ వ్యాపారులకు 232 ప్రకారము ఇస్తుందిహోల్సెల్ వ్యాపారులు నుంచిరీటైల వ్యాపారులకు రూ 266కానీ 268కి గాని ఇవ్వాల్సింది ఉంది కానీ వారికే 290నుండి రూ 300లకు విక్రయిస్తున్నారి సమాచా రము. అంతా ధర పెట్టడముతో వారు కొద్దిగా లాభం వేసుకుని యూరియా ఒక్కోక్క బస్తా రూ 350కి విక్రయిస్తున్నారని తెలుస్తోంది. హెల్సెల్ వ్యాపారులు అన్ని రీటైల్ వ్యాపారులకు యూరియా ఇవ్వకుండా వారికి నచ్చిన వారికే యూరియా అందిస్తున్నారని ఆరోపనలు మెండుగా ఉన్నాయి. వర్షాలు బాగా పడటముతో రైతులు రెండవ పంట వేసేందుకు ముందుకు వచ్చి సాగు చేశారు. దీనితో యూరియా కొరత ఏర్పడటముతో నానా కష్టాలు పడుతున్నారు. నంద్యాలలో ఎన్నడు లేని విదముగా యూరియా కొరత ఉండటముతో దీని సాకుతో బస్తా రూ 350నుండి ఏకంగా రూ 400లకు అమ్ముతున్నారు. గతంలో సొసైటీల్లో రైతులకు 10నుండి 15 బస్తాలు ఇచ్చేవారు. కాని నేడు సొసైటీల్లో రైడా రెండు నుండి మూడు బస్తాలు మాత్రము ఇస్తున్నారని రైతులు అంటున్నారు. మొత్తం మీద నంద్యాల వ్యవసాయ అధికారులు ,త్రిమూర్తులు కుమ్మకైన యూరియి కొరత సృష్టిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు.

## శ్రీశైలం ఓకటవ పట్టణ ఠాణాను పరిశీలించిన డిఎస్పి..!

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి09, ప్రభాతవార్త**

నంద్యాల జిల్లా శ్రీశైలం నియేజకవర్గం శ్రీశైలం మండలం శ్రీశైలం ఓకటవ పట్టణ రక్షకబట నిలయంను ఆదివారంనాడు ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముందుగా పోలిసులు గౌరవ వందనంను స్వీకరించారు. కార్యలయంలోని రిజిష్టర్లను, అయా కేసులు దస్త్రాలను తనిఖీ చేసారు. తదుపరి సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలు అడిగితెలుసుకున్నారు. తదుపరి శ్రీశైలక్షేత్రంలో జరుగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్బంగా ఒకటవ, రెండవ పట్టణ సర్కిల్ ఇన్స్పేక్టర్లు ప్రసాదరావు, చంద్రబాబులతో బందోబస్తు ఏర్పాట్లుపై సమీక్షించారు. తదుపరి క్షేత్రపరిదిలో ట్రాపిక్ ప్రాంతాలను సందర్శించారు. ఈక్రమంలోనే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు తరలివచ్చే వాహనాలకు ఎటువంటి ఇబ్బందులు తలేత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ట్రాపిక్ అంతరాయం లేకుండా పద్దతి ప్రకారం విధులను నిర్వర్తించాలని అన్నారు. సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.





## నిర్లక్ష్యం చేస్తే.. నులిపురుగు మింగేస్తాది..!

- పిల్లల్లో రుగ్మతలు..అవగాహన లేక అవస్థలు..
- మందుల పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు..
- నేడు నులిపురుగుల నివారణ దినోత్సవం..





**కోసిగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త**

నులిపురుగులు నెలలు వయస్సు పసికందు నుంచి అరవై ఏళ్లు నిండిన ముసలివాళ్ల పొట్టల్లో తిష్ట వేసుకునే హానికారి ఈ నులిపురుగులు..ముఖ్యంగా రోగనిరోధక శక్తి తక్కువగా ఉండే చిన్నారుల్లో ఇవి కలిగించే నష్టం అంతా ఇంతా కాదు..గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులకు సరైన అవగాహన లేకపోవడంతో పిల్లల్లో నులిపురుగుల నివారణఱ అంతంత మాత్రంగానే ఉంది.. దీంతో 18 సంవత్సరాల లోపు పిల్లలు అనేక రుగ్మతల భారిన పడుతున్నారు.. దీన్నిదృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ప్రత్యేక నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తూ పాఠశాలల్లోని విద్యార్థులకు ఉచితంగా మాత్రలను పంపిణీచేస్తోంది.. ఇందులో భాగంగా ఈ నెల 10వ తేదీన నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని నిర్వహిస్తుంది..

**నులిపురుగు ఎలా ప్రవేశిస్తుంది:**

అందరూ తీసుకునే ఆహారం ద్వారానే ఈ నులి పురుగు పొట్టలో ప్రవేశిస్తుందని వైద్యులు తెలుపుతున్నారు.. నలసంత పరిమాణంతో ఉండే ఈనులిపురుగు నిత్యం తీసుకునే ఆహారం ద్వారానే కడుపులో పడుతాయి.. తీపి పదార్థాలు, జింక్ పదార్థాలు అధికంగా తినే వారిలోనూ, కలుషిత నీరు తీసుకోవడం ద్వారా, జీర్ణక్రియ సరిగా లేకపోవడంతో ఇది వ్యాప్తి చెందుతాయి..


**రుగ్మత(రోగాలు)లు ఇవే:**

నులిపురుగు కడుపులో ఉన్న వారిలో రక్తహీనత ఏర్పడుతుంది.. దేహం మొత్తం తెల్లగా పాలిపోతుంది.. అరచేతులు, అరికాళ్లుకు, విపరీతమైన దురద వస్తుంది.. శరీరంలో ఎక్కడైనా చర్మం మీద ఎలర్జీ రావచ్చు..

**అనర్థాలు:** మనిషి బాగా నీరసించి పోవడం, నిస్సత్తువ కనిపిస్తుంది.. ఉత్సాహం సన్నిగిల్లి పోవడం, కళ్లు తిరిగి పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయి..ఆకలి బాగా మందగించిపోతోంది..

**నివారణ:** తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తలు వహించాలి.. ప్రతి ఆరు నెలలకు ఒకసారి నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకోవాలి.. పెద్ద వయస్సువారైతే వరుసగా మూడు రోజుల పాటు మూడు మాత్రలు వేసుకోవాలి.. ముఖ్యంగా వీటిని మింగకుండా చప్పరించాలి..

**అన్ని చర్యలు చేపట్టాం: డాక్టర్ మనోజ్‌కుమార్, మెడికల్ ఆఫీసర్..**



నులిపురుగుల నివారన దినోత్సవం సందర్భంగా అన్ని కార్యక్రమాలను సిద్ధం చేసాం..సోమవారం జరిగే కార్యక్రమానికి ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు, అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు 100 శాతం ఆల్బెండజోల్ మాత్రలను మింగించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.. మండలంలోని అన్ని పాఠశాలలకు, ఉప వైద్య కేంద్రాలకు మందులను సరఫరా చేసాం.. కోసిగి మండలంలో వివిధ పాఠశాలల పిల్లలు మొత్తం 10,595 మంది అంగన్‌వాడీ పిల్లలు 5,678 మంది, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలు 2,155 మంది, జూనియర్ కళాశాల్లో 951 మంది మొత్తం 19,782మంది పిల్లలకు ఈ అల్బెండజోల్ మాత్రలను వేస్తామన్నారు.. ముఖ్యంగా వందశాతం మందులు పంపిణీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు...

## పదవ తరగతి పరీక్షల్లో మంచి ఉత్తీర్ణత సాధించండి

**: పరీక్షలు రాస్తున్న 2,279 మంది విద్యార్థులుఎలాంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు సిద్ధం కావాలి**

**: సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**



**నంద్యాల, పిబ్రవరి 9, ప్రభాతవార్తప్రతినిధి:**

జీవితంలో పదో తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థికి కీలకమని... సంక్షేమ వసతి గృహాలలో పదవ తరగతి విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి విద్యార్థులకు ఉద్బోధించారు. పరీక్షలకు సంబంధించిన మెటీరియల్ ను అందజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. బొమ్మల సత్రంలోని సమీకృత బాలికల వసతి గృహంలో ప్రతి విద్యార్థినికి పదవ తరగతి పరీక్షలు వ్రాయడానికి అవసరమైన ప్యాడ్, నోట్ బుక్, కంపాక్స్, పెన్ను, పెన్సిల్, రబ్బర్, శార్పనర్, స్కేల్ తదితర మెటీరియల్ ను జిల్లా యంత్రాంగం తరఫున జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులందరికీ ముందస్తుగా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులందరూ మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో మండల స్పెషల్ అధికారులు తమ పరిధిలోని సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు 10వ తరగతి పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ ను అందజేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 2,279 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్న నేపథ్యంలో ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలని సూచించారు. కృషి, పట్టుదల ఉంటే సాధించలేనిది ఏదీ లేదని ప్రతి విద్యార్థి చక్కగా పరీక్షలు రాసి మంచి ఉత్తీర్ణతతో పాసై నంద్యాల జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేసే పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరచాలనే ఉద్దేశ్యంతో వినూత్న తరహాలో ఉపాధ్యాయులచే ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ విద్యను అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఉన్నత స్థాయి ఫలితాలు సాధించేలా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆదేశించామన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు పటిష్ట ప్రణాళికలను సిద్ధం చేసుకొని ముందుకు సాగుతున్నారని... విద్యార్థులు కూడా తమ వంతుగా ఎలాంటి ఒత్తిడి లేకుండా శ్రద్ధగా చదివి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత పొందాలని కలెక్టర్ పేర్కొన్నారు

## జిల్లా పోలీసు శాఖలో కొనసాగుతున్న ఐకమత్య క్రీడా పోటీలు..

**: మైదానంలో సిబ్బందిలో ఉత్సాహం నింపేందుకు బౌలింగ్,బ్యాటింగ్ , ఫీల్డింగ్ లలో పాల్గొన్న జిల్లా ఎస్పీ**



**నంద్యాల, పిబ్రవరి 9, ప్రభాతవార్తప్రతినిధి:**

నేడు వెంకటేశ్వరపురం వద్దగల స్కూల్ గ్రౌండ్ నందు ఆళ్లగడ్డ, డోన్, సబ్ డివిజన్ల మధ్య మరియు మినిస్టీరియల్ స్టాఫ్, జిల్లా సాయుధ బలగాల మధ్య క్రికెట్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా ।శిఃి గారు పాల్గొని గ్రౌండ్ నందు సిబ్బందితో పాటు బౌలింగ్ ,బ్యాటింగ్ ,ఫిల్లింగ్ చేస్తూ పోలీస్ సిబ్బందిలో ఉత్సాహం కలిగించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఈ క్రీడా పోటీలలో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్ మొదలగు గేమ్ లలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, జిల్లా పోలీసు శాఖ నిర్వహిస్తున్న ఈ ఐకమత్య క్రీడా పోటీలలో ఆళ్లగడ్డ ,నంద్యాల ,ఆత్మకూరు, డోన్ సబ్ డివిజన్లకు చెందిన పోలీసులు సిబ్బంది మరియు జిల్లా సాయుధ బలగాల సిబ్బంది , హోంగార్డ్స్ తదితర విభాగాలకు చెందిన పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొనడం జరుగుతుందని తెలియజేశారు. క్రీడా పోటీలలో వివిధ పోలీసు జట్లు ఎంతో ఉల్లాసంగా, క్రీడా స్ఫూర్తిని ప్రదర్శిస్తూ పోటీ పడడం వలన సిబ్బందిలో ఉన్నటువంటి పని ఒత్తిడి తగ్గి మానసిక వికాసం కలగడమే కాకుండా, విధులను అంకితభావంతో నిర్వహించడం జరుగుతుందని మరియు శరీర దృఢత్వం ఏర్పడడం జరుగుతుంది జిల్లా ఎస్పీ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ గారితో పాటు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు గారు మరికొందరు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## స్మశాన వాటికకు.. ఇరువర్గాల ఘర్షణ..!

- ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు
- ఎస్ఐ జోక్యంతో సద్దుమణిగిన వివాదం



**చెట్నహళ్ళి(మంత్రాలయం), ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**

నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం పోలిస్ స్టేషన్ పరిధిలోని చెట్నహళ్ళి గ్రామంలో నెలకొన్న స్మశాన వాటిక సమస్య ఆదివారం మరోమారు చెలరేగింది. గతవారం పదిరోజులుగా గ్రామంలోని స్మశాన వాటిక స్థలం విషయంలో గ్రామంలోని ఎస్‌సి సామాజిక వర్గానికి, బిసిల సామాజిక వర్గాలకు మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ వివాదం ఇప్పటివరకు ఓకొలిక్కి రాకముందే ఈ స్మశాన వాటిక స్థలం విషయంలో మరో వివాదం చెలరేగడం అధికారులను కలవరపెడుతోంది. వివరాల మేరకు గ్రామానికి చె ందిన మాల సామాజికవర్గానికి చెందిన బుడ్డన్న గుండెపోటుతో శనివారం రాత్రి మృతిచెందాడు. అయితే ఉదయం బుడ్డన్న అంత్యక్రియలు నిర్వహించడానికి గ్రామంలోని మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఇళ్ళవద్ద ఉన్న స.న ం 113 స్థలంవద్దకు మాల సామాజిక వర్గంవారు వెళ్ళారు. అయితే మాదిగ సామాజిక వర్గంవారు అంత్యక్రియలు ఇక్కడ నిర్వహించడానికి లేదంటూ అడ్డుకున్నారు. కొంతసేపు ఇరు సామాజిక వర్గాల వారు ఘ ర్షణకు పాల్పడ్డారు. సమాచారం తెలుసుకున్న మంత్రాలయం ఎస్ఐ శివాంజిల్ స్మశాన వాటిక స్థలంవద్దకు చేరుకున్నారు. రెవిన్యూ అధికారులతో కలిసి ఇరు సామాజిక వార్గాల పెద్దలు,గ్రామ పెద్దలతో చర్చించారు. ఎట్టకేలకు అంత్యక్రియలు నిర్వహించడానికి ఒప్పించారు. దీంతో అధికారుల సమక్షంలో అంత్య క్రియలు నిర్వహించారు. ఇప్పటికి అధికారులు వివాదం సద్దుమణిగేలా చేశారు. ప్రజలు మాత్రం ఈ స్మశాన వాటిక సమస్యకు పరిష్కారం లభించేనా అంటూఎదురు చూస్తున్నారు. అయితే ఈసమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## సంక్షేమ భగీరథుడు వైఎస్ జగన్

**: కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నమ్మరు**

**: వాగ్దానాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం**

**ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి**



**చిప్పగిరి, ఫిబ్రవరి, 09, ప్రభాతవార్త :** మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ భగీరథుడని ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టిన ముఖ్యమంత్రిగా పేరుపొందాడని ఆలూరు ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి పేర్కొన్నారు. ఆదివారం ఆయన నివాస గృహంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలు అమలు చేయలేక ప్రజలను మోసం చేస్తుందని ఆరోపించారు. దీంతో కూటమి ప్రభుత్వం చేసే మోసాలను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. చేతగాని వాగ్దానాలు చెప్పి చివరకు స్వయానా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు అర్థం చేసుకోవాలని రీతిగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమన్నారు. మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన నవరత్నాలు అమలు చేసి ప్రజలకు బెస్ట్ ముఖ్యమంత్రిగా పేరు పొందాడన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సంవత్సరాలు కోవిడ్ సమస్యలతో రాష్ట్రం అతలాకుతలమైన, ఇచ్చిన వాగ్దానాలను మాట తప్పకుండా ఎవరి బ్యాంకు ఖాతాలకు వారికి జమ చేసి శభాష్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనిపించుకున్నాడు అన్నారు. సూపర్ సిక్స్ పథకాలు కూటమి నాయకులు కూటమి ప్రభుత్వం ఎక్కడ అమలు చేసిందో ప్రజలకు చెప్పాలన్నారు. ఆలూరు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి తనకు ముఖ్య ధ్యేయమన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజల ముఖ్యమంత్రిని, ఈవీఎంల ముఖ్యమంత్రి కాదన్నారు. ఆలూరు నియోజకవర్గం లో రోడ్లు, త్రాగునీరు, విద్యుత్, సమస్యలు, తలెత్తకుండా, ఉన్నతాధికారులు దృష్టిసాదించాలని కోరారు. అభివృద్ధి చేయడమే తన యొక్క కర్తవ్యం అన్నారు. నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అందరిని కలుపుకొని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్టీలో కష్టపడే వారికే కచ్చితంగా మంచి స్థానం ఉంటుందన్నారు. బడుగు బలహీన వర్గాల నిరుపేదలకు వైఎస్ఆర్ పార్టీలో మంచి స్థానం కల్పించినట్లు గుర్తు చేశారు.

# గుంటుపల్లిలో రైతు సంబరాలు

## - భూదేవి శ్రీ గుంటిరంగస్వామి తిరుణాల సందర్భంగా బండలాగుడు పోటీలు..



**వెల్దుర్తి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త**

మండలంలోని గుంటుపల్లి గ్రామంలో ఫిబ్రవరి 7 నుంచి 9వ తేది వరకు శ్రీదేవి భూదేవి శ్రీ గుంటిరంగస్వామి తిరుణాల మహోత్సవాలు గ్రామపెద్దలు, దాతలు, గ్రామ ప్రజల సహకారంతో నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ మహోత్స వాల్లో భాగంగా ఆదివారం న్యూకేటగిరి సైజు ఎద్దులకు రాతిదూలము పందెం(బండలాగుడు పోటీలు) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్‌గౌడ్, తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డితో పాటు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు. వీరిని తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. గుంటి రంగస్వామి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన బండలాగుడు పోటీలను జిల్లాతెదేపా నాయకులు సుబ్బరాయుడు, మండల తెదేపా నాయకులతో కలిసి గ్రామపెద్దలు, నాయకుల సహాకారంతో పూజాకార్యక్రమాల అనంతరం ప్రారంభించారు. ఈ ఉత్సవాలకు వచ్చిన అతిథు లందరు బండపైకి ఎక్కి చెర్నకోలా తిప్పుతూ రైతులను ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా తెదేపా నాయకులు ఈదుల వెంకటరాముడు, గ్రామపెద్దలు, కమిటీ నాయకులు, అడ్వకేట్ (న్యాయవాది) మ(రెడ్డి గోపాల్‌రెడ్డితో కలిసి వచ్చిన అతిథులందరికి, రైతులకు శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. మొదటిబహుమతి రూ.40వేలు అనంతపురం జిల్లా అక్కంపల్లి ఇంద్రారెడ్డి(దాతలు నలిని వార్‌ప్లాంట్ శేషఫణి, మార్క్స్-4, డోన్), రెండో బహుమతి రూ.30వేలు డోన్ మండలం కొత్తకోట గ్రామం ఆర్.కంచెయ్య (దాతలు సూదేపల్లి జయరాముడు, మాజీ సర్పంచ్, సూదేపల్లి, వెల్దుర్తి మండలం), మూడోబహుమతి రూ.20వేలు ఎస్ఎస్వి ట్రేడర్స్, డోన్ మండలం మల్యాల గ్రామం షేక్ మైమున్ని(దాతలు పి.ధనుంజయరెడ్డి, కర్నూలు), నాల్గవబహుమతి రూ.10వేలు ప్యాపిలి మండలం డి.రంగాపురం జె.రామక్రిష్ణారెడ్డి(సూదేపల్లి రామచంద్రుడు, తెదేపా నాయకులు), ఐదో బహుమతి రూ.5వేలు రుద్రవరం మండలం యల్లగౌడ్(దాతలు శ్రీలక్ష్మి గుంటిరంగస్వామి కమిటీ) గెలుచుకున్నారు. గెలుపొందిన విజేతలైన రైతులకు గుంటిరంగస్వామి కమిటీ, దాతలతో కలిసి నగదు బహుమతులు అందజేశారు. అదేవిధంగా పరుగుపందెం మొదటిబహుమతి రూ.2016లు సిద్దనగట్టు నవీన్, రెండోబహుమతి రూ.1016లు రామ క్రిష్ణాపురం వినోద్‌లు గెలుచుకున్నారు. శ్రీ గుంటిరంగస్వామి కమిటీ ప్రజలు దాతలుగా ఉన్నారన్నారు. ఈతిరుణాల మహోత్సవాలు 3రోజులపాటు గురుదత్త ఫర్టిలైజర్స్ డోన్ జి.రాజశేఖర్‌రెడ్డి, సలీంద్ర గొల్లలక్ష్మీయ్య కుమారులు, గుంటుపల్లి వారిచే అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాతెదేపా నాయకులు బొమ్మిరెడ్డిపల్లి సుబ్బరాయుడు, మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్, తెదేపా సీనియర్ నాయకులు, మాజీ ఎంపిపి యల్.ఇ.జ్ఞానేశ్వర్ గౌడ్, తెదేపా యువనాయకులు బొమ్మన రమాకాంత్‌రెడ్డి, తెదేపా మాజీ మండల అధ్యక్షులు సూదేపల్లి జయరాముడు, సుధాకర్‌గౌడ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల యుద్దగర్జన సభను విజయవంతం చేయండి



**వెల్దుర్తి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త**

మాలల హక్కులకై రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కర్నూలు నగరంలోని ఎస్టీబిసి కళాశాల గ్రౌండ్స్‌లో ఈనెల23న నిర్వహించే రాయలసీమ మాలల యుద్దగర్జన సభకు మండలంలోని మాల సోదరులంతా ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మాల మహానాడు మండల అధ్యక్షులు లింగం శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్బంగా ఆయన ఆదివారం స్థానిక నారాయణగౌడ్ కార్యాలయం వద్ద ఈ గర్జనకు సంబంధి మండల నాయకులతో కలిసి కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాయుడు సంఘం నాయకులు బాలాపురం రంగస్వామి, నామం మధు, తదితరులు పాల్గొన్నారు.

# పుస్తకం అందరికి మంచి నేస్తం - బ్రహ్మానందాచారి



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జె.ఎస్.ఎస్.బ్రహ్మానందాచారి ఆధ్వర్యంలో పుస్తక విశిష్ఠత, పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఆదివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్రహ్మానందాచారి మాట్లాడుతూ పుస్తకం అందరికి మంచి నేస్తమని పుస్తకం ఒక అమ్మలా లాలిస్తుందని, నాన్నలా అక్కున చేర్చుకుంటుందని, స్నేహితుడిలా తోడు ఉంటుందని అందుకే పుస్తకం అందరికి మంచి నేస్తమని కావునా అటువంటి పుస్తకాన్ని ప్రతిఒక్కరు ఆదరించాలని మీ పుట్టిన రోజులకు, పెళ్లి రోజులకు, పెద్దల జ్ఞాపకార్థం పుస్తకాల పంపిణీ చేయాలని, కేంద్ర, రాష్ట్ర ప్రభుతా వ్యలు కూడా పుస్తకాలను ప్రోత్సహించాలని బ్రహ్మానందాచారి అభిప్రాయపడ్డారు. అదే విధంగా 1వ తరగతి నుండి పీజీ వరకు పుస్తకం యొక్క ప్రాముఖ్యతను, విశిష్ఠతను గురించి పాఠ్యాంశాల్లో ప్రవేశపెట్టాలని ప్రభుత్వాలకు బ్రహ్మానందాచారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలుకూరు సుధాకర్ గౌడ్, బాషా, శ్రీనివాసులు, రఫి మరియు పుస్తకప్రియులు పాల్గొన్నారు.

# చెన్నప్ప బాధితులు పోలీసులను సంప్రదించవచ్చు

## - సీఐ రమేష్‌బాబు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కల్వటాల గ్రామానికి చెందిన చెన్నప్ప వ్యక్తి బాధితులు ఎవరైనా ఉంటే నేరుగా కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చి సంప్రదించవచ్చునని సీఐ రమేష్‌బాబు ఆదివారం మండల ప్రజలకు తెలిపారు. అనేక భూమి వివాదాలు, స్థల వివాదాల్లో బెదిరింపులకు పాల్పడుతున్న చెన్నప్పను కొన్ని కేసుల్లో శనివారం అరెస్ట్ చేశామన్నారు. మండలంలో అధిక సంఖ్యలో చెన్నప ్ప బాధితులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చినట్లు బాధితులు ఎవరైనా ఫిర్యాదు చేయవచ్చునని ఎవరికి భయపడాల్సిన అవసరంలేదని ఈ సందర్భంగా సీఐ రమేష్‌బాబు తెలియజేశారు.

# హాలో మాల ఛలో కర్నూలును విజయవంతం చేయండి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** ఈనెల 23వ తేదిన కర్నూలులో నిర్వహించే హాలో మాల ఛలో కర్నూలును సభను విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు కేడం సుబ్బరాయుడు కోరారు. ఆదివారం కొలిమిగుండ్ల మండలం బెలుం గ్రామంలో మాలమహానాడు నాయకులతో కలిసి కేడం సుబ్బరాయుడు హాలో మాల ఛలో కర్నూలు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేడం సుబ్బరాయుడు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా కర్నూలులో ఈనెల 23న జరగబోయే రాయలసీమ యుద్దగర్జన సభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు కొలిమిగుండ్ల మండలంలోని ప్రతి పల్లె నుండి ప్రతి ఇంటి నుండి ఇద్దరు చొప్పున మాలలు రావాలని అలాగే జిల్లా నుండి వేలాదిగా మాలలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు చిన్న కంబయ్య, సుబ్బరాయుడు, శామ్యూల్, గుండు దావీదు, డివిజన్ కన్వీనర్ చెన్నయ్య, బాషా, దిలీప్, ప్రవీణ్, ప్రభుదాసు, ప్రకాశం, పురుషోత్తం, కంబయ్య, వెజ్జికల్, బాలు, జాని తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికులను నియమించాలి



**మంత్రాలయం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మండలంలోని ప్రతి పంచాయతీ గ్రామానికి ముగ్గురు చొప్పున స్వచ్ఛభారత్ కార్మిలకును ప్రభుత్వం నియమించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి భాస్కర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రతిగ్రామంలో డ్రైనేజీ కాలువలు, గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించడానికి, నీటి ట్యాంకులను శుభ్రం చేయుటకు తప్పకుండా కారి ్మకులను నియమించాలన్నారు. వీరితో గ్రామాల్లో నెలకు సుమారు మూడుసార్లు పారిశుధ్య పనులు చేయించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో పరిశుభ్రత పాటించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో గ్రామాల ప్రజలు తీవ్ర అనారోగ్యాలకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. కావున కార్మికులను నియమించి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమ ంలలో ఏఐటియుసి నాయకులుసుంకన్న, రాముడు, తిక్కన్న, హబీబ్, నరసింహులు, ఉరుకుంద తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చుమర్రిలో త్రైతసిద్ధాంత ప్రచారం

**పగిడ్యాల, ఫి బ్రవరి 9 ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం ముచ్చుమర్రిలో ఆదివారం త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞానవేదిక చింతలపల్లి కమిటీ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఇంటింట త్రైత సిద్ధాంతం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహిస్తూ మాఘమాసం శుక్ల చతుర్ధిశి నాడు శివరాత్రి గా నిర్ణహించడం జరిగిందనీ కె. వెంకటేశ్వర్లు తెలిపారు. పూర్వం నిరాకార పరమాత్మకు గుర్తుగా గర్భగుడి అవసరంలేదనీ నిరాకారపరమాత్మను ఈశ్వర లింగంగా చూపించారనీ అన్నారు. అలాగే మాఘపూర్ణిమ భగవంతుడికి గర్భగుడి ఉంటుందనీ సప్త నాడీ కేంద్రాలు గోపురం లోని 7ద్వారాలుగా ఉన్నాయనీ. రథసప్తమి పండుగ తెలియజేస్తుందన్నారు. దేవాలయములు సగుణోపాసన నిర్గుణోపాసన వ్యత్యాసాలను తెలియపరుస్తున్నాయనీ, కావున మాఘమాసం లో సగుణ, నిర్గుణ పూజల విశేషత తెలుసుకోవడం వలన ధర్మము లేవో ఆధర్మమములేవో తెలుసుకోగలిగే విచక్షణకు అవకాశం వుందన్నారు. రథసప్తమి మానవ దేహంలోని సమస్త నాడీ కేంద్రాల విదానం నకు సూచన అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం -ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక - చింతలపల్లి కమిటీ అధ్యక్షుడు కె.వెంకటేశ్వర్లు, సబ్యులు పుల్లారెడ్డి, సంజీవ, చక్రపాణణ, పార్థసారథి, కుమారాచారి, నాగమద్దిలేటి, శేషన్న, భాస్కర్‌దాసు, పవన్, రమణమ్మ, రాణెమ్మ, వరలక్ష్మి, చందు, కృష్ణవేణమ్మ, మరియమ్మ, వెంకటేశ్వరమ్మ, నారాయణమ్మ, పార్వతమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుంది

## -అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్రస్థాయి యోగా ప్రీమియర్ లీగ్



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

ప్రతి విద్యార్థి క్రమం తప ్పకుండా యోగ సాధన చేస్తే సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్, రాష్ట్ర యోగ సంఘం ఛైర్మన్ లక్ష్మీకాంతరెడ్డిలు అన్నారు. ఆదివారం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో పెద్దపాడులోని వేదాని పాఠశాల నందు ఒకటవ రాష్ట్రస్థాయి యోగ ప్రీమియర్ లీగ్ పోటీలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా డిఈఓ శామ్యూల్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో మానసిక ఒత్తిడిని తగ్గించేందుకు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో యోగ సాధన కోసం ప్రత్యేకంగా తరగతులు త్వరలో ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం యోగ స్పోర్ట్స్ అసోసియేషన్ అఫ్ ఆంధ్రప్రదేశ్ ఛైర్మన్ లక్ష్మీకాంతరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత 13 సంవత ్సరాల నుండి యోగా అభివద్ధికి నిరంతరం కృషిచేస్తామన్నారు. ఈనెల 13 నుండి 16 వరకు కేరళలో జరగబోయే 49వ జాతీయస్థాయి పోటీల్లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు పాల్గొని విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. కలూ ్లరు ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను యోగ సాధన వైపు ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. చదువుతో పాటు యోగా సాధనచేస్తే క్రమశిక్షణతో పాటు సంపూర్ణ ఆరోగ్యం సిద్దిస్తుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర యోగ సంఘం ప్రధాన కార్యదర్శి అవినాష్‌శెట్టి వేదాన్ని పాఠశాల కరస్పాండెంట్ పరమేష్, అనంతపురం జిల్లా యోగ సంఘం అధ్యక్షుడు మనోహార్‌రెడ్డి, జాతీయయోగ సంఘం టెక్నికల్ అఫీషియల్స్ డాక్టర్ ముంతాజ్ బేగం, విజయ్‌కుమార్ ఈశ్వర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కొలను చెరువు మట్టి తవ్వకాలపై.. అన్ని అనుమతులున్నాయి



**ఆళ్లగడ్డ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలం కోటకొండ గ్రామంలోని కొలనుచెరువులో అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నామని కొలను చెరువు మట్టి తవ్వకాలపై చట్టపరమైన అన్ని అనుమతులు మావద్ద ఉన్నాయని రుద్రవరం మండల టిడిపి కన్వీనర్ మాజీ జడ్పీటిసి సభ్యుడు లింగం రంగనాయకులు అన్నారు. ఆదివారం ఆళ్లగడ్డ ఎమ్మెల్యే కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ కొలను చెరవు చాల సంవత ్సరాలుగా పడిపోవడంతో అందులో మట్టి తవ్వి చెరువును కాపాడాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్ దృష్టికితీసుకెళ్లడం జరిగిందని జిల్లా కలెక్టర్ మట్టి తవ్వకాలపై అనుమతి ఇవ్వడంతో చెరువులోని మట్టిని నంద్యాల పరిధిలోని జరుగుతున్న సౌత్ సెంట్రల్ రైల్వే జోన్ ట్రాక్ పనులకు టిప్పర ్లు ద్వారా తరలిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అనుమతులతో ప్రభుత్వ పరమైన కార్యకలాపాలకు ఈ మట్టిని వినియోగిస్తున్నామని కేవలం టిడిపి ప్రభుత్వంపై బురదజల్లె ప్రయత్నంలో ఈ కథనాలు జరుగుతున్నాయని వారు తెలిపారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పోలా గురుమూర్తి, పేరూరు రామనాథ్‌రెడ్డి, యువరాజు, నంద్యాల జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి కొమ్ములపాటి రాజారావు తదితరులు పాల్గొన్నారు.

# సాలెబసయ్యను దర్శించుకున్న ప్రదీప్‌రెడ్డి

**మంత్రాలయం, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వెలసిన శ్రీ సాలెబసయ్య స్వామిని వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు వై.ప్రదీప్‌రెడ్డి ఆదివారం దర్శించుకున్నారు. గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి రాజశేఖర్‌రెడ్డితో కలిసి దర్శించుకొని మొక్కులు తీర్చున్నారు. మహారథోత ్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు వీరికి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. వీరివెంట వైసిపి నాయకులు విశ్వనాథ్‌రెడ్డి, గురుమీటి భీంరెడ్డి, మైత్రి జగన్నాథ్, వీరన్నస్వామి, కురువ జయరాం, వీరారెడ్డి, నాగరాజు, నరసింహులు తదితరులు ఉన్నారు.



# యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను దర్శించుకున్న టంగుటూరి శీనయ్య



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి అమ్మవార్లను ప్రపంచ ఆర వ్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు, టీడీపీ నంద్యాల పార్లమెంట్ వాణిజ ్య విభాగం అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆదివారం దర్శించుకున్నారు. ఈ మేరకు శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలతోపాటు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార ్యక్రమంలో భాగంగా టంగుటూరు శీనయ ్య మాట్లాడుతూ రా ష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అనునిత్యం ప్రజా సంక్షేమం, అభివృద్ధి కోసమే కాకుండా రాష్ట్రాభివృద్ధి కొరకు అహర్నిశలు కృషి చేయడం జరుగుతుందని కావునా మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా సుఖ సంతోషాలతో ఉండాలని టంగుటూరు శీనయ్య ఆ పరమేశ్వరుడిని కోరుకున్నారు. అనంతరం కాశీవాసవి అన్నపూర్ణ అన్నసత్రం మరియు హరిద్వార్, షిరిడి, తిరుపతి, శ్రీవారి సన్నిధి ఉపాధ్యక్షులు మరియు యాగంటి అన్నసత్రం జనరల్ సెక్రటరీ వెంకటసుబ్బయ ్యను టంగుటూరు శీనయ్యతోపాటు ఆయన బృందం శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, మల్లారెడ్డి, లాయర్ నాగేంద్రారెడ్డి, సుబ్రహ్మణ్య ం తదితరులు పాల్గొన్నారు.

# ఘర్షణలకు దూరంగా ఉంటేనే మీ కుటుంబాలు అభివృద్ధి చెందుతాయి



**గోనెగండ్ల ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

ఎవరి కుటుంబాల సభ్యులు ఘర్షణలకు దూరంగా ఉంటారో వారు ఆర్థికంగా సామాజికంగా విద్యపరంగా అభివృద్ధి చెందుతారని ఎమ్మిగనూరు డీఎస్పీ ఉపేంద్రబాబు, సీఐ గంగాధర్ అన్నారు. వారు గంజహల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామ ప్రజలతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు సఖ్యతతో అందరు కలిసిమెలసి ఉండాలని సూచించారు. గొడవలకు దూరంగా ఉండాలని ఎటువంటి నేరాలకు పాల్పడరాదన్నారు. మహిళలకు పిల ్లలకు సంబంధించిన నేరాలకు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలని మద్యం తాగి రోడ్డులో వాహనాలు నపడరాదన్నారు. ప్రమాదాలు జరిగితే ఆ కుటుంబాలు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి వీదిన పడాల్సి వస్తుందని అందుచేత ముందు చూపుతో వ్యవహరించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు

**దేవనకొండ ఫిబ్రవరి 9 ప్రభాతవార్త**

వేసవికాలం సమీపిస్తున్న వేళ ప్రజల దాహర్తిని తీర్చేందుకు నెల్లిబండ మాజీ సర్పంచ్ మల్లికార్జున గౌడ్ అదే నెల్లిబండ-కప ్పట్రాళ్ల స్టేజి నందు చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వేసవి కాలం అంతా ప్రజలు ప్రయాణికులు తాగు నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా ఉండేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయ బుజ్జినాయుడు, భాష, శెట్టిబలిజ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవ ఆహ్వానపత్రిక ఆవిష్కరణ



**బండిఆత్మకూరు, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** శ్రీగంగ ఉమా సమేత శ్రీఓంకార సిద్దేశ్వరస్వామివార్ల బ్రహ్మోత ్సవ ఆహ్వానపత్రికను శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి ఆదివారం అవిష్కరించారు. ఓంకారంలో ఈనెల 20 నుండి ప్రారంభమై మార్చి 1 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఈసందర భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఈఓ నాగప్రసాద్ మాట్లాడుతూ ఈనెల 20 నుంచి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం అవుతాయని ఆర్టీసివారు ప్రత్యేకక బస్సులు ఏర్పాటు చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో చెన్నారెడ్డి, శంకర్‌రెడ్డి, మనోహర్ చౌదరి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# నీడలా వెంట నడిచేది.. స్నేహం..

**: మిడుతూరులో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.**



**మిడుతూరు ఫిబ్రవరి 9 ప్రభాతవార్త:** స్నేహానికి గిల్లికజ్జాలు ఉంటాయి, అలకలు ఉంటాయి, వాటిని మర్చిపోయే మనసు ఉంటుంది, ఇదే స్నేహం ,నీడలా వెంటనే నడిచేది స్నేహం, ఓ మై ఫ్రెండ్ కాలం ఎటు పోతున్న పయనం ఇందాకైనా చిరకాలం నడిచేది స్నేహం, దానిని మరింత ముందుకు తీసుకుపోయేదే పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. మండల కేంద్రమైన మిడుతూరులో జెడ్పీ పాఠశాల లో 199899 పదవ తరగతి విద్యను అభ్యసించిన విద్యార్థులు ఆదివారం పాఠశాల ఆవరణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఎంతో ఆహ్లాదకర వాతావరణంలో, సంతోషంగా, ఉద్వేగ బరితంగా, ఒకరినొకరు పలకరించుకుంటూ, మనసు విప్పి మాట్లాడుతూ,గుర్తుపట్టి పట్టని విధంగా రూపు లేఖలు మారి ఉన్న ఉన్న వారిని గుర్తిస్తూ, పాత అల్లర్లు, జ్ఞాపకాలు గుర్తుకు తెచ్చుకొని సంతోష పడుతూ, ప్రతి ఒక్కరి కళ్ళలో ఆత్మీయత కనప డుతూ, రేయ్, ఏరా అంటూ చనువుతో ఒకరినొ కరు పలకరించుకుంటూ ఆత్మీయంగా కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు ఎవరు ఎవరు ఏ స్థానంలో ఉన్నారు, ఏ స్థాయిలో ఉన్నారు ఆసక్తిగా ఒకరినొకరు పలకరించుకుంటూ, బాగోగులు గురించి మాట్లాడుతూ తీపిగా తీపి గుర్తులు నెమరు వేసుకున్నారు. అనంతరం ప్రపంచానికి విజ్ఞానం అందజేసి న విద్యాదాతలైన ఉపాధ్యాయులు, పలక బలపం పట్టించి, బడిలో బతుకులు తీర్చిదిద్ది, అజ్ఞానమును తొలగించి, భవిష్యత్తుకు బాటలు వేసి, ఎంతో ఉన్నత స్థానాలు ఎదిగేలా విద్యను చెప్పి, క్రమశిక్షణ నేర్పి, మేధావులను తయారుచేసిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు ఘనంగా దృశ్యాలువా, పూలమాలలు వేసి సన్మానించారు, ఈ సందర్భంగా పూర్వపు మహిళా విద్యార్థులు కూడా పాల్గొన్నారు. అదేవి ధంగా పూర్వ విద్యార్థులందరూ కలిసి పాఠశాలకు ఒక బీరువా, 9 వేల నగదును అందజేశారు. మళ్లీ కలుద్దాం అంటూ ఒకరికొకరు చెప్పుకుంటూ వేడుకోలు చెప్పుకుంటూ, తాత్కాలికంగా దూరమైన మరోసారి కలిపేదే స్నేహం. ఇదే పూర్వక విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

# మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన

**- 968 మంది రోగులకు వైద్య పరీక్షలు**

**- ప్రతిఒక్కరూ ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- ఎన్ఆర్ఐ కాకుబాళ్ నగేష్, అవోపా అధ్యక్షులు శ్రీనాథ్‌గుప్తా**

**- అవోపా, వామ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**






**ఆదోనిలీగల్, ఫిబ్రవరి09, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలోని శ్రీ వాసవీ కళ్యాణ మండపంలో ఆదివారం ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా), వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ (వామ్) ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ముందుగా 13 మంది డాక్టర్లతో జ్యోతి ప్రజ్వలన చేసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. కర్నూలు ప్రైమ్ ప్లస్



ఫెర్టిలిటీ సెంటర్, నంద్యాల శాంతిరామ్ ఆసుపత్రి, మధు ఆసుపత్రి, ఆరోగ్యశ్రీ సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహించినట్లు ఆదోని పట్టణ అవోపా మరియు వామ్ అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఇందులో ఉచితంగా సంతాన సాఫల్య, కంటి, ఈఎన్‌టీ పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. మొత్తం 968 మంది రోగులు ఉచిత చికిత్సలు పొందారన్నారు. సంతాన సాఫల్యత కోసం దాదాపు 138 జంటలు హాజరుకాగా, ఒక్కో జంటకు రూ.25 వేలు విలువైన పరీక్షలు, స్కానింగ్‌లు, మందులు పంపిణీ చేశామన్నారు. దాదాపు 153 మందికి ఉచిత స్కానింగ్‌లు చేపట్టామన్నారు. ఉచిత కంటి, ఈఎన్‌టీ పరీక్షలకు పెద్ద సంఖ్యలో రోగులు హాజరై పరీక్షలు చేయించుకున్నారన్నారు. అవోపా, వామ్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు వైద్యశిబిరాలను ఏర్పాటు చేసి రోగులకు ఉచిత వైద్య చికిత్సలు అందిస్తామని చెప్పారు. అవోపా, వామ్ ఎప్పటికప్పుడు సేవా కార్యక్రమాల్లో ముందుంటుందన్నారు. ప్రతిఒక్కరూ అవోపా, వామ్ చేపట్టే సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అవోపా మరియు వామ్ కార్యదర్శులు రఘు, కోశాధికారి యాతగిరి వెంకటేశ్వర్లు, వెంకటేష్‌బాబు, సభ్యులు కుప్ప రాజేష్, రత్నయ్య, సురేష్, నాగరాజు, కిరణ్, అవోపా మరియు వామ్ మహిళా విభాగ్ అధ్యక్ష కార్యదర్శులు వంకదారు మమతాశ్రీ, సంగీత, హిమబిందు, శ్రీదేవి, అనిత, కవిత తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులకు బ్రెడ్‌లు, పండ్లు పంపిణి



**చాగలమర్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మండలంలోని నగళ్ళపాడు గ్రామ సమీపంలో ఉన్న కేరళ వృద్ధ అనాథ ఆశ్రమంలో పిఆర్టీయు అవిర్భావ దినోత్సవం సందర్భంగా చాగలమర్రి మండల పిఆర్టీయు అధ్యక్షుడు మౌలాలి అధ్వర్యంలో వృద్దులకు, పండ్లు, బ్రెడ్‌లు ఆదివారం పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టీయు ఎప్పుడు ముందజలో ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఆంజనేయరెడ్డి రాష్ట్ర కౌన్సిలర్ రవీంద్రారెడ్డి, సీనియర్ నాయకులు రషీద్, అహమ ్మద్ ఖాన్, జిల్లా కౌన్సిలర్లు ఓబులపతి, రవిప్రకాష్‌రెడ్డి, నబిసాహేబ్, రామకృష్ణ, పార్వతీ, రవిశంకర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న మూర్ఛ వ్యాధి

**- జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి -అంతర్జాతీయ ఎపిలెప్సీ దినోత్సవం**

**-డా.చల్లెపల్లి బాబురావు**



**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:** మూర్ఛ రోగం ఏ వయసువారికైనా రావచ్చు ఒక్కొక్క వయసులో ఒక్కొక్క కారణం ఉంటుందని డా.చల్లెపల్లి బాబురావు అన్నారు. చూడటానికి ఎంతో ఆరోగ్యకరంగా ఉంటూ ఉన్నటువుండి కిందపడి స్పహాకోల్పోయి కాళ్లు చేతులు కొట్టుకోవడం చుస్తాం దీనినే ఫీట్స్ అంటాం. ఇలా ఫీట్స్ రెండుసార్లు అంకన్నా ఎక్కువసార్లు వస్తే దానిని ఏపిలెప్సీ అంటాం. ప్రపంచ ఆరోగ్యసంస్థ లెక్కల ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 7 కోట్ల మంది మూర్ఛవ్యాధితో బాధపడుతున్నారు. మన భారతదేశంలో 1.2 కోట్ల ఇండియన్స్ మూర్ఛవ్యాధితో బాధపడుతున్నారు. మార్ఛ జబ్బు గురించి అవగాహన కల్పించడం కోసం ఇంటర్నేషనల్ సొసైటి ప్రతి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి రెండోవ సోమవారం రోజు ఇంటర్నేషనల్ ఏపిలెప్సీ డే జరుపుకుంటారు. ఫీట్స్‌కు గల కారణం పుట్టిన పిల్లల్లో డెలివరీ సమయంలో రక్త సరఫరా బ్రెయిన్‌కి సరిగా అందకపోవడం వల్ల ఫిట్స్ రావచ్చు. సాధారణ మూర్ఛలు ముందస్తు హెచ్చరిక లేకుండా అకస్మాత్తుగా వస్తుంది. స్పృహకోల్పోవడం మరియు కాళ్లు చేతులు నియంత్రణ కోల్పోవడం చుస్తుంటాం నోటి నుండి నురుగ రావడం నియంత్రణ లేకుండ మల మరియు మూత్ర విసర్జనలు దుస్తుల్లోనే అవ్వడం, నాలుక కోరుక్కోవడం వంటివి చుస్తుంటాం. మూర్ఛ వచ్చినప్పుడు ఏవరైనా పడిపోతే వారికి గాయాలు కాకుండా చూడాలి. చట్టుపక్కల వారు ప్రమాదకరమైన వస్తువులను తొలగించాలి. వాంతిని మింగకుండా ఉండేలా పక్కను తిప్పి పడుకోబెట్టాలి. తలకింద కాస్త ఎత్తుగా ఏదైనా పెట్టాలి. తగినంత గాలి అడేలా చూడాలి. బలవంతంగాఇ నీళుల తాగించేందుకు ప్రయత్నం చేయకూడదు. చేతిలో తాళాలు పెట్టడం, ఇనుప వ్తువులు మెడలో వేయడం, నోట్లో స్పూన్లు పెట్టడం చేయకూడదు. అటువంటి వారిని వెంటనే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తరలించాలి.

# కుంభమేళాకు బయలుదేరిన కొత్తపల్లి శివస్వాములు



**కొత్తపల్లె, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
కొత్తపల్లె మండల కేంద్రం నుండి శివస్వాములు ఆదివారం కుంభ మేళాకు బయలుదేరారు. ఆటో ద్వారా కర్నూలు చేరుకొని అక్కడి నుండి రైలు ప్రయాణంలో కుంభమేళకు వెళ్తున్నట్లు తెలిపారు. కుంభమేళాకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేసిన టిడిపి ప్రభుత్వానికి వారు కృతజ్ఞతలు తెలిపారు.

# రోడ్డు దాటాలంటే సర్కస్ ఫీట్లు చేయాల్సిందే

**- ప్రతి రోజు విద్యార్థులు, మహిళలకు తప్పని ఇక్కట్లు**

**- ఆలూరు అంబేద్కర్ సర్కిల్ నుండి రోడ్డు దాటాలంటే ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు వృద్దులు**

**- ఆవులు వాహనాలు అడ్డు ఉండడంతో ఇబ్బందులకు గురవుతున్న విద్యార్థులు మహిళలు**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే రహదారి చెక్‌పోస్టు నుండి కొత్త బస్టాండ్ వరకు మరియు అంబేద్కర్ సర్కిల్ నుండి అరికెర వరకు చాలా రద్దీగా ఉండే ప్రదేశాలు. అయితే నిత్యం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ఇటు స్కూల్ విద్యార్థులతోపాటు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వీటన్నింటికి ముఖ ్య కారణం అక్కడ ట్రాఫిక్ ఉండడంతోపాటు గోవులు అడ్డంగా ఉండడంతో ఈ వాహనదారులు ఎటు వెళ్లాలో తేల్చుకోలేక రోడ్డుకు అడ్డదిడ్డంగా పెట్టడంతో విద్యార్థులతోపాటు ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ఉదయం, సాయంత్రం వేళల్లో అంబేద్కర్ సర్కిల్‌లో పోలీస్ అధికారులు ట్రాఫిక్ కంట్రోల్‌చేసి స్కూల్ వెళ్లే టైమ్‌ను కవర్ చేయాలని విద్యార్థులతోపాటు ప్రయాణికులు కూడా విజ్ఞప్తి చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ట్రాఫిక్ క్లియర్ చేయాలని విద్యార్థులతోపాటు ప్రయాణికులు కోరుతున్నారు.

# శ్రీగిరిలో వైభవంగా పల్లకీ ఉత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి,09,ప్రభాతవార్త**

లోక కల్యాణం కోసం దేవస్థానం ఆదివారంనాడు రాత్రి శ్రీస్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించడం జరిగింది.ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం,పౌర్ణమి మరియు మూల నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా(సర్కారి సేవగా)జరిపించబడుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పఠించారు.తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహగణపతి పూజ జరిపించబడింది. అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడ్డాయి.

# ప్రాథమికోన్నత పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలి



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
విద్యాశాఖ జీవో నం.117 రద్దు తదనంతరం ఏర్పాటుచేయబోయే పంచాయితీకి ఒక ప్రైమరీ మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటు కొరకు దగ్గర్లో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3,4,5 తరగతుల విలీనాన్ని ప్రాథమికోన్నత పాఠశాలల రద్దును రాష్ట్ర ఉపాధ్యాయసంఘం పూర్తిగా వ్యతిరేకిస్తుందని అటువంటి ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని ఎస్టీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎస్ గోకారి, టికే జనార్థన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సలాంఖాన్ ఎస్టీయు భవన్ నందు రెండవ రోజు ఉద్యమ శిక్షణా తరగతులు జిల్లా అధ్యక్షుడు గోకారి అధ్యక్షతన జరిగాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నం.117 స్వాగతిస్తున్నామని తదనంతరం ఏర్పాటు చేయబోయే ప్రైమరీ మోడల్ పాఠశాలల కొరకు దగ్గరలో ఉన్న ప్రాథమిక పాఠశాలలోని 3, 4, 5 తరగతుల విలీనాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. 12వ పిఆర్సీని ఏర్పాటు చేసి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని సిపిఎస్, జిపిఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బసవరాజు, గోవింద్ నాయక్, వెంకన్న, ధనుంజయ, వీర చంద్రయాదవ్, బాబయ్య, సురేష్, నరసింహా, మాధన్న, రాంమోహన్‌రెడ్డి, మూర్తుజా వలి, శేఖర్, ఇస్మాయిల్, రవి కుమార్, గోవింద్ గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి చిత్రలేఖనం పోటీలు



**నంద్యాల టెక్కె, 09 ఫిబ్రవరి, ప్రభాతవార్త:**
ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు ఎంఆర్.గోవిందరెడ్డి, కంబగిరి రాజు స్మారకార్థం ఆదివారం నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లాస్థాయి చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈపోటీలలో 165మంది బాలబాలికలు పాల్గొని స్వర్గీయ నందమూరి తారకరామారావు చిత్రపటాన్ని కుంచెలతో తీర్చిదిద్ది రంగులు వేశారు. పోటీలో గెలుపొందిన వారికి డాక్టర్ జి.రవికృష్ణ, డాక్టర్ మధుసూదనరావు, శ్రీనిది రఘువీర్, విశ్రాంత ఉపాధ్యాయుడు రామిరెడ్డి, రామకృష్ణ విద్యాసంస్థల ఏఓ ప్రగతిరెడ్డిలు ముఖ్యఅతిథులుగా హాజరై బహుమతులను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ చిత్రలేఖనం అతిపురాతమైన కళలలో ఒకటని రాతియుగంలో గుహలలో ఆదిమానవుడు బొమ్మలు వేయడం దగ్గర నుండి చిత్రలేఖనం అనేక రూపాలుగా విశ్వవ్యాప్తంగా విస్తరించిందని ఎందరో మహానుభావులు భారతీయ చిత్రకళను విశ్వవ్యాప్తం చేశారని తెలిపారు. ఈకార్యక్రమంలో నిర్వాహకులు చిత్తలూరి రాంప్రసాద్, చింతలపల్లి కోటేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్య సాధనతో క్రీడలలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చు



**నంద్యాల టెక్కె, 09 ఫిబ్రవరి, ప్రభాతవార్త:**
నిత్య సాదనతో క్రీడలలో ఉన్నతస్థాయికి చేరుకోవచ్చని డాక్టర్ జి.రవికృష్ణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ చెస్ సంఘం, నంద్యాల చెస్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి చదరంగం పోటీల బహుమతి ప్రదనోత్సవం కార్యక్రమంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ, డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి, నెరవాటి కృష్ణసాయి రోహిత్, నిజాముద్దీన్‌లు ముఖ్యఅతిథులు పాల్గొని పతకాలు, ట్రోఫీలను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ రవికృష్ణ మాట్లాడుతూ అంకితభావం, క్రమశిక్షణ క్రీడాకారులకు చాలా అవసరమని గెలుపోటములు సహజమని నిత్య సాధనతోనే గెలుపు సాధ్యమన్నారు. ఈకార్యక్రమంలో చెస్ సంఘం గౌరవ అధ్యక్షులు రాజేష్, ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, కోశాధికారి నాగ శ్రీనిష్, లయన్స్‌క్లబ్ ప్రతినిధులు శిరిగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కులాలకు మద్యం షాపుల ఎంపిక ప్రక్రియ పారదర్శకం

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
గీత కులాలకకు మద్యం షాపుల ఎంపిక ప్రక్రియ జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో పారదర్శకంగా జరుగుతుందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ చంద్రహాస్ అన్నారు. ఫిబ్రవరి 10న ఉదయం 9 గంటలకు జిల్లా పరిషత్ మీటింగ్ హాల్ నందు జరుగును ధరఖాస్తుదారులంతా ఉదయం 8.30 గంటలకు ఎంట్రి పాస్‌తో హాజరు కావాలన్నారు. జిల్లా కలెక్టర్, పోలీస్ సూపరింటెండెంట్ వారి అదేశాల మేరకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింది. మొత్తం ప్రక్రియ ఫోటోగ్రఫీ మరియు విడియోలో నిక్షిప్తం చేయబడును. ఈసందర్భంగా పత్రికా విలేఖరులందరికి ఆహ్వానం ఉంది.

# వైభవంగా సాలెబసయ్య మహా రథోత్సవం



**మాధవరం(మంత్రాలయం),ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:**
మండల పరిధిలోని మాధవరం గ్రామంలో వెలసిన శ్రీ సాలెబసయ్య మహా రథోత్సవ వేడుకలు ఆదివారం వైభవంగా జరిగాయి.అశేష భక్తులు,గ్రామ ప్రజలమధ్య ఈ వేడుకలు నిర్వహించారు.ఈ ఉత్సవం సందర్భంగా స్వామివారికి ఉదయం నుండే ఆలయ అర్చకులు,పురోహితులు,పండితుల ఆధ్వర్యంలో విశేష పూజలు నిర్వహించారు.ఆకుపూజ,మహా మంగళ హారతి తదితర పూజలు నిర్వహించారు.సాయంత్రం అధికసంఖ్యలో పాల్గొన్న భక్తులమధ్య మహా రథోత్సవం నిర్వహించారు.ఈ ఉత్సవానికి తరలి వచ్చిన భక్తులకు ఉచిత అన్నదానం ఏర్పాటు చేశారు.బాలికలు చేసిన కోలాటాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఎస్ఐ విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 12వ తేదీ వరకు బిసి కార్పొరేషన్ రుణాల దరఖాస్తు గడువు పొడిగింపు

**దేవనకొండ,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త**

బిసి కార్పొరేషన్ రుణాల దరఖాస్తు చేసుకోవడానికి ఈ నెల 12వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించినట్లు ఇంచార్జ్ ఎంపిడిఓ సూర్యనారాయణ ఆదివారం ప్రభాతవార్తకు తెలిపారు. బిసి కార్పొరేషన్ రుణాల కోసం ఎవరైనా దరఖాస్తు చేసుకునే వారు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న వారందరు ఒక కాపీ ఎంపిడిఓ కార్యాలయంలో ఇవ్వాలన్నారు. అలాగే కాపు,బలిజ,తెలగ,ఒంటరి కులాల వారు కూడా రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# 22, 23 తేదిల్లో విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా శిక్షణాశిబిరం



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త:**
ఈనెల 22, 23 తేదిల్లో విశ్వహిందూ శిక్షణా శిబిరంలో తగిన శిక్షణ పొంది తమ తమ నగరాల్లో గ్రామాల్లో హిందూ సమాజంలో సామాజిక ధార్మికతను పెంచడానికి కార్యకర్తలుగా తయారుచేయడానికి ఎంతో అవసరమని దక్షణా ంధ్ర రాష్ట్ర ధర్మప్రసార్ కన్వీనర్ ఏ వి ప్రసాద్ అన్నారు. ఆదివారం రెవిన్యూ కాలనీలోని విశ్వహిందూ పరిషత్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్‌లో ఉన్న కార్యకర్తలందరికి సమాజంలో హిందూ సనాతన ధర్మాన్ని కాపాడటం కోసం ప్రతి కార్యకర్తకు సంస్థ యొక్క విధి విధానాలను సంస్థ యొక్క ఉద్దేశ్యాలను సరైన పద్ధతిలో అర్థం చేసుకోవడానికి తగిన శిక్షణ అవసరమన్నారు. అధ్యక్షులు టీసి మద్దిలేటి మాట్లాడుతూ జిల్లాలో రాబోయే జిల్లా అభ్యాస వర్గ (శిక్షణ శిబిరం) కర్నూలు విశ్వహిందూ పరిషత్ జిల్లా సేవాల సంకల్పం విజ్ఞా పీఠం జి పుల్లారెడ్డి నగర్ కరూ ్నలు నందు జరుగుతుందని దీనిక కొరకు జిల్లా సమితి సభ్యులు ప్రఖండ సమితి సభ్యులు గ్రామీణ ప్రఖండలలో గ్రామాల నుండి కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర సేవా కో కన్వీనర్ గురుమూర్తి, విభాగ్ భజరంగ్ కన్వీనర్ మాళిగి పావని, బజరంగ్‌దళ్ కార్యకర్తలు శివ, చామిరాజు, సురేష్ ప్రఖండ్ అధ్యక్షులు సర్వేష్ బాబు, రాజేంద్రప్రసాద్, బాబురావు, ఓర్వకల్లు ఉపాధ్యక్షులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముతో వాహనదారులు వ్యాపారస్తులు నరకయాతన

- గత ఆరేళ్ల నుండి ఆగిపోయిన నేషనల్ హైవే రోడ్డు పనులు
- ప్రయాణికులు వ్యాపారస్తులు దుమ్ముతో నరకయాతన
- ముందు ఏ వాహనం వస్తుందో కనిపించలేనంత దుమ్ము





**ఆలూరు రూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** ఆలూరు మండల కేంద్రంలోని హగిరి నుంచి వయా చింతకుంట, హాలహర్వి, ఆలూరు మీదుగా ఆదోని, జడ్చర్ల వరకు నేషనల్ హైవే మంజూరైంది. అయితే దానికి సంబంధించిన ఎస్ఆర్‌కే కాంట్రాక్టర్ గుండెపోటుతో మరణించారు. అయితే దానికి సంబంధించిన పనులకు ఇప్పటి వరకు ఎలాంటి వ్యక్తులు రాకపోవడంతో పనులు చేయడానికి వచ్చిన వర్కర్లు అంత వెళ్లిపోయారు. గతంలో ఈ కాంట్రాక్టర్ ఆలూరులో ఉన్నటువంటి చెక్‌పోస్టు నుండి కొత్త బస్టాండ్ వరకు రోడ్డు సైడ్ ఉన్నటువంటి బంకులు మరియు ఇళ్లను ఖాళీ చేయించారు. అయితే గత మూడేళ్ల నుండి ఎలాంటి పనులు జరగకపోవడంతో రోడ్డు పక్కన ఉన్న కాలువల మీద కూరగాయాలు, మెకానిక్ షాప్‌లు నిర్వహించుకునే బంకులు, హోటళ్లు ఏర్పాటు చేసుకున్నారు. అయితే గతంలో ఉన్న ఎస్ఆర్‌కే కాంట్రాక్టర్ ఉదయం, సాయంత్రం డైలీ దుమ్ము లేయకుండా నీళ్ల కొట్టేవారని ఇప్పుడు ఎవరు పట్టించుకునేవారు లేకపోవడంతో మా వ్యాపారాలకు చాలా ఇబ్బందికరంగా మారిందని వ్యాపారస్తులు ఆరోపిస్తున్నారు. దాంతోపాటు ఉదయం పూట స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు మరియు ఆఫీస్‌కు వెళ్లే సిబ్బందితోపాటు ఆదోని, కర్నూలుకు వెళ్లే వాహనదా రులు కూడా చాలా ఇబ్బందులకు గురవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇంత దుమ్ము లేస్తుండడంతో కళ్లల్లో పడి ముందు, వెనుక ఏ వాహనం వస్తుందో కూడా తెలియనంత దుమ్ము కనిపిస్తున్న దృశ ్యం ఇటు నాయకులకైనా కాని అధికారులకైనా కనపడడంలేదా అని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక నాయకులు స్పందించి ఆ రహదారిలో దుమ్ము లేయకుండా ఉదయం, సాయంత్రం నీళ్ల కొట్టేలా చూడాలని ప్రజలు, వా ్యపారస్తులు కోరుతున్నారు.

# ఘనంగా అహోబిలేషుడికి పూజలు



**ఉయ్యాలవాడ, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** మండల పరిధిలో ఉన్నటువంటి సర్వాయిపల్లె గ్రామంలోకి వచ్చిన ప్రహ్లాదవరదస్వామికి ఊరి పొలాల్లో స్వామివారికి విశేష నవకలశ తిరుమంజనం నిర్వహించడం జరిగిందని శ్రీరంగారావు,గోష్టి తెలపడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారు సర్వాయిపల్లె గ్రామంలోకి రావడం గ్రామప్రజలు చేసుకున్న ఎంతో అదృష్టమన్నారు. అహోబిలేషుడిని చూడడానికి ఉయ్యాలవాడ మండలంలో ఉన్న 21 గ్రామాల ప్రజలు రావడంతో చేత సర్వాయిపల్లె గ్రామం ఒక తిరునాల వాతావరణం నెలకొంది. ఇక్కడికి వచ్చిన భక్తులందరు కాయకర్పూరాలతో సా ్వమివారిని దరి ్శంచు కున్నారు. ఇక్కడ వచ్చిన 500 మంది భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు భోజన సౌకర్యాలు కల్పించినట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో అహోబిల దేవస్థాన ప్రధాన అర్చకులు కీడంబి వేణుగోపాలాచార్యులు, మానియర్ శ్రీసౌమ్యనారాయణ్, ఆళ్లగడ్డ ఏడి రవికాంత్ చౌదరి, ఎలక్ట్రికల్ సిబ ్బంది భక్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలి

- మంత్రాలయం ఎంఎల్‌ఏ బాలనాగిరెడ్డి



**మంత్రాలయం,ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** ఆర్యవైశ్యులు అన్నిరంగాల్లో రాణించాలని మంత్రాలయం ఎంఎల్‌ఏ వై.బాలనాగిరెడ్డి అన్నారు.ఆదివారంకౌతాళం మండలం ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధానంలో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్యుల కళ్యాణ మండపాన్ని ఎంఎల్‌ఏ ప్రారంభించారు.ముందుగా ఎంఎల్‌ఏకు వైసిపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రం రాయచూరు శాఖ అధ్యక్షులు ఆర్ఎం నర ్స య్యశెట్టి తల్లిదండ్రులు వితోభన్నశెట్టి, హనుమక్కమ్మ గార్ల జ్ఞాపకార్థం ఈ కళ్యాణ మండపం నిర్మించడం చాలా గర్వకారణమన్నారు.అంతకుముందు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,రిబ్బన్ కత్తిరించి ఈ కళ్యాణ మండపాన్ని ప్రారంభం చేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు ప్రహ్లాద్ఆచార్,ఆర్యవైశ్యసంఘం నాయకులు రాయచోటిసుధాకం ్శెట్టి, డాక్టర్ల విభాగం తాలుకా అధ్యక్షులు దశరథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి భారీ షాక్

- గౌరు దంపతుల సమక్షంలో 37వ వార్డు కార్పొరేటర్ టిడిపిలో చేరిక



**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** వైఎస్సార్సీపీకి చెందిన 37వ వార్డు కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖా వైసీపీ పార్టీని వీడి ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు, నందికొట్కూరు ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. కార్పొరేటర్ షేక్ అయేషా సిద్ధిఖాకు టిడిపి కండువా కప్పి పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈకార్య క్రమంలో మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్, కల్లూరు అర్బన్ కనీ ్వనర్ పెరుగు పురుశోత ్తమ్‌రెడ్డి, నంద్యాలపార ్లమెంటు మహిళా అధ్యక్షురాలు కె పార్వతి, కార్పొరేటర్ కే పరమేష్, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో రైతు మృతి



**చాగలమర్రి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** మండలంలోని బ్రహ్మణపల్లె గ్రామానికి చెందిన రైతు సూర్య నారాయణరెడ్డి (54) శనివారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబీకుల వివరాల మేరకు శనివారం రాత్రి 1 గంట ప్రాంతంతో గుండెవద్ద నొప్పిఉన్నట్లు తెలపడంతో కుటుంబీకులు చాగలమర్రి కేరళ ఆసుప త్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి వెంటనే నంద్యాలకు వెళ్లాలని చెప్పడంతో అదే వాహనంలో నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించగా అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కుటుంబ పెద్దదిక్కును కోల్పోవడంతో కుటుంబీకులు శోకసంద్రంలో మునిగిపోయారు. ఈయనకు ఒకకుమార్తె, ఒక కుమారుడు కాగ, కుమార్తెకు వివాహం అయింది. కుమారునికి వివాహం కాలేదు. సూర్యనారయణరెడ్డి మృతదేహం వద్దకు చేరుకున ్న గ్రామస్థులు ప్రతిరోజు మావెంట తిరిగాడని అంతలో మృతిచెందడం బాధకరమన్నారు.

## రోడ్డు భద్రత, సైబర్ నేరాలపై అవగాహన

**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రబాతవార్త** నంద్యాల జిల్లా,శ్రీశైలం నియేజకవర్గం,శ్రీశైలం మండలం సున్నిపెంట రెండవ పట్టణ రక్షకబట నిలయంను ఆదివారంనాడు ఆత్మకూరు డిఎస్పి రామాంజినాయక్ సందర్శించారు.అనంతరం స్థానిక వాహన డ్రైవర్లతో రోడ్డు భద్రత,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా డిఎసి ్ప మాట్లాడుతూ వాహనాలు నడిపే డ్రైవర్లు నిబంధనలు పాటించాలని అన్నారు.వాహనాలు ఎక్నే యాత్రికులతో,భక్తులతో,స్థానికులతో మరా ్యదపూర్వకంగా మెలగాలని సూచించారు.



# సద్గురు ఆరూఢజ్యోతి శాంతాశ్రమంలో జ్ఞాన దాసోహాలు..





**కోసిగి, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త** కోసిగిలోని ఉరుకుంద రోడ్డులో వెలసిన సద్గురు ఆరూఢజ్యోతి శాంతాశ్రమంలో తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా జ్ఞాన దాసోహాలు, జాతర, మహాత్ముల ఆధ్యాత్మిక ప్రసంగాలు నిర్వహిస్తున్నట్లు శాంతాశ్రమం సద్భక్తులు ముకుంద కృష్ణమూర్తి, జేరుబండ నరసింహులు, వెంకటరెడ్డి, తిరుమల, తిమ్మయ్యలు ఆదివారం తెలిపారు..ఈ నెల 10వ తేది సోమవారం నుండి 12వ తేది బుధవారం వరకు మదభినవ శివపుత్ర మహాస్వాముల సంకల్పానుసారంగా పరమ పూజ్య శ్రీ మహాస్వాములు ఆధ్వర్యంలో ఆరూఢజ్యోతి శాంతాశ్రమం అలాగే శ్రీ సిద్ధారూఢ మఠంలో సకల పూజలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు ఉంటా యన్నారు.. ఇందులో భాగంగా 10వ తేది సోమవారం ఉదయం మిసుకలీయదెన్నమోహ విసరవెంబ వనవ నూరుహిప్పై ప్రవచనాలు కార్యక్రమాలు ఉంటాయన్నారు..అలాగే 11వ తేదిన మహాత్ములచే ప్రత్యేక ప్రసంగం, మహా మంగళ హారతి ఉంటుందన్నారు..చివరి రోజు 12వ తేది బుధవారం మాఘ పౌర్ణమి సందర్భంగా ఉదయం ఆధ్యాత్మిక ప్రసంగాలు, మధ్యాహ్నం సద్గురు శ్రీ సిద్ధారుఢ మహాస్వాముల విగ్రహ పల్లకి ఉత్సవం, సాయంత్రం మహా రథోత్సవం, మహా మంగళహారతి ఉంటుందన్నారు.. ఈ మహా సంకల్ప కార్యక్రమంలో కర్ణాటకలోని బీజాపురం శ్రీ షణ్ముఖారూఢ మఠం, హుబ్బళి పీఠాధిపతి శ్రీ అభినవ సిద్ధారుఢ స్వామి, ఉరవకొండ సుక్షేత్ర శ్రీ గవిమఠ సంస్థానాధిపతి శ్రీ కరిబసవ రాజేంద్ర స్వామి, అలాగే ఉమామహేశ్వర ఆశ్రమ పీఠాధిపతి, గురదేవాశ్రమం గూళ్యపాళ్యం సద్గురు శ్రీ ప్రణవానందగిరి స్వాములు, కొక్కరచేడు శంకరానంద ఆశ్రమం మాతాజీ శ్రీ గురుచరణానందగిరి పాల్గొని ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ప్రవచనాలు వల్లిస్తారని వివరించారు.. కావున భక్తులు, గ్రామ ప్రజలు ఈ పవిత్ర కార్యక్రమ పూజలలో పాల్గొని గురువుల, ఆశీర్వాదంతో పాటు కృపకు పాత్రులు కావలెనని కోరారు..ముఖ్యంగా ఈ కార్యక్రమాలకు సంబందించి బెళగల్ నరసన్న వారి కుటుంబం, దివంగత వీరరాజు వారి కుటుంబం, పూజారి అయ్యన్నగౌడ్ కుటుంబ సభ్యులు మూడు రోజుల పాటు ఉపహారం అందిస్తారని తెలిపారు..

## మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హిందుస్థాన్ గ్రూఫ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్



**బనగానపల్లెరూరల్, ఫిబ్రవరి9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డిని ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం చెన్నైకి చెందిన హిందుస్థాన్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్ చైర్మన్ డాక్టర్ ఆనంద్ జాకబ్ వర్గీస్ మరా ్యదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

## విద్యుత్‌షాక్‌తో వ్యక్తిమృతి

-కేసు నమోదు చేసిన పోలీసులు



**రచ్చుమర్రి(మంత్రాలయం),ఫిబ్రవరి 9,ప్రభాతవార్త:** మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో విద్యుత్‌షాక్‌తో ఓవ్యక్తి మృతిచెందాడు. మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు గ్రామానికి ,చెందిన బోయమజ్జిగ నరసింహులు(46) అనేవ్యక్తి శనివారం రాత్రి సమయంలో తమ ఇంటిలో ఉన్న లైట్‌ను వేయడానికి ప్రయత్నించగా అకస్మాత్తుగా విద్యుత్‌షాక్ తగిలి వ్యక్తి కుప్పకూలి కిందపడిపోయాడు.గమనించిన కుటుంబ సభ్యులు వ్యక్తిని మెరుగైన వైద్యం నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అయితే వ్యక్తిఅప్పటికే మృతిచెందినట్లు వైద్యులు తెలిపారు.వ్యక్తి మృతదేహానికి ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించారు.మృతుడికి భార్య బోయలక్ష్మి,ఇద్దరు పిల్లలు ఉన్నారు.కుటుంబ పెద్దదిక్కు మృతిచెందడంతో మృతుడి కుటుంబంలో విషాధ ఛాయలు అలుముకున్నాయి.సమాచారం తెలుసుకున్న విద్యుత్‌శాఖ ఏఈ గోవిందు సంఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు.కుటుంబ సభ్యులతో వివరాలు సేకరి ంచారు.కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

## యల్.నగరం పంచాయతీలో పోలీసుల కార్టన్‌సర్చ్



**వెల్దుర్తి, ఫిబ్రవరి9, ప్రభాతవార్త** మండలంలోని యల్.నగరం గ్రామపంచాయతీ పరిధిలోని యల్.నగరం,యల్.తాండ గ్రామాల్లో ఆదివారం వెల్దుర్తి పోలీసులు,ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా కార ్టన్‌సర్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వెల్దుర్తి సర్కిల్ సిఐ మధుసూధన్‌రావు,ఎక్సైజ్ సిఐ మంజుల,వెల్దుర్తి ఎస్సై అశోక్,పోలీస్‌సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించారు.పలువాహనాల రికార్డులను పరిశీలించారు.గ్రామ పరిధిలోని నాటుసారా బటీ ్టలను వారు ధ్వంసం చేశారు.గ్రామ ప్రజలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలాపాలైన మట్కా,నాటుసారా,బెల్టుషాపు,పేకాట వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు.ఈ కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.గ్రామాల్లో ఎలాంటి గొడవలకు దిగకుండా అందరు కలిసి మెలిసి ప్రశాంతంగా జీవనం సాగించాలన్నారు.

# అంగరంగ వైభవంగా ముగిసిన శ్రీ సిద్దేశ్వర స్వామిఉత్సవాలు



**హుళగుంద, ఫిబ్రవరి 9, ప్రభాతవార్త :** హుళగుంద గ్రామ ఇలవేల్పు అయిన శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలుఫిబ్రవరి 2వ తేదీ నుండి ప్రారంభమై 9 వ తేది ఆదివారం వసంతోత్సవం కార్యక్రమంతో శ్రీ సిద్దేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ముగిసినట్లు ఆలయ వంశపారంపర్య ఆలయ ధర్మకర్త హెచ్ రాజా పంపన్నగౌడ్, తనయుడు సిద్దార్థగౌడ్, సోదరుడు శివన్నగౌడ్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవాలయంలో కొలువైన శ్రీ సిద్దేశ్వర స్వామి, సిద్ధమ్మలకు భక్తులు ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా మహా రథోత్సవం, లంకా దహనం కార్యక్రమాలు ఎంతో వైభవంగా ముగిశాయి. వారంరోజుల పాటు స్వామి వారి ఉత్సవాలు తిలకించేందుకు ఆంధ్ర, కర్ణాటక భక్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి స్వామి వారికి మొక్కుబడులు చెల్లించుకున్నారు. రథోత్సవం సందర్భంగా సాంస్క ృతిక కన్నడ నాటక కుడుక కట్టిద తాళి కర్ణాటక బైలాట వీరాభిమన్యు కళాగ విశేషంగా భక్తులకు ఆకట్టుకున్నాయి. ఉత్సవాల సందర్భంగా ప్రతి ఇంట్లో ఆడపిల్లలు, బంధువులు, మిత్రులతో ప్రతి ఇంట్లో సందడి నెలకొంది. రథోత్సవం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండ ఆలూరు సిఐ వెంకటచలపతి ఎస్ఐ బాల నరసింహులు ఆధ్వర్యం లో భారీ పోలీస్ బందో బస్తు నిర్వహించారు.



## శ్రీశైల మల్లన్న దర్శించుకున్న తెలంగాణా చీఫ్ సెక్రటరి





**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి09,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను ఆదివారంనాడు తెలంగాణా ప్రభుత్వ చీఫ్ సేక్రటరి ఎ.శాంతకుమారి ఐ.ఎ.ఎస్.శ్రీశైల మల్లన్న దర్శనార్థమై శ్రీశైలంకు చేరుకున్నారు. ఆలయ రాజగోపురం వద్దకు చేరుకున్న వారికి ఆలయ ఈఓ,యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు.అనంతరం శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేదాశీర్వాచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్థప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ లడ్డు ప్రసాదాలను అందజేసి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంను భహుకరించారు.

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ



**నంద్యాల, పిబ్రవరి 9,ప్రభాతవార్తప్రతినిధి** ఈ నెల 10వ తేది సోమవారము నంద్యాల పట్టణం కలెక్టరేట్‌లోని పిజిఅర్‌యస్ హాలుల్లో ప్రజా పిర్యాదుల పరిస్కార వేదిక కార్యక్రమం ద్వారా ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టరు గణియా రాజకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీశైలంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలేర్పాట్లపై మొదటి సమావేశానికి హాజరైన అదికారులు సోమవారము ఉదయం 10.30నిమిషాలకు సుండిపేటలో నిర్వహించే ప్రజా పిర్యాదుల పరిస్కా్ర వేదిక (ఐటిడికి సంబందించినది) కార్యక్రమానికి హాజరు కావాలని కలెక్టరు తెలిపారు. అనంతరము మద్యహ్నము 2గంటలకు శ్రీశైలం దేవస్థానంకమాండ్‌కంట్రోల్ రూంలో శివరాత్రి మహోత్సవాల నిర్వహణపై మంత్రుల బృందము సమీక్షించే కార్యక్రమానికి హజరుకావాలన్నారు. మిగిలిన అదికారులు జిల్లా కేంద్రంలో నిర్వహించే పిజిఅర్‌యస్ కార్యక్రమానికిఉదయం 9.30గంటకు హాజరు కావాలని కలెక్టరు తెలిపారు.ఈకార్యక్రమం జిల్లా కేంద్రంలోనే కాకుండా డివిజన్,నియోజక కేంద్రాలు మండల కేంద్రాల్లో కూడా నిర్వహించము జరుగుతుందని కలెక్టరు చెప్పారు.

## నేడు నగరపాలకలో ప్రజా అర్జీల స్వీకరణ

**కర్నూలు మున్సిపల్, ఫిబ్రవరి 9, ప్రభాతవార్తః** నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిషనర్ ఎస్ రవీంద్రబాబు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. నగర ప్రజలకు తమ కాలనీల్లో ఏవైన స్థానిక సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావచ్చుని సూచించారు. ఉదయం 10 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉంటారని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.